# Signing of Agreement between the Government of the Republic of India and the Government of the Federal Republic of Germany on a Comprehensive Migration and Mobility Partnership

December 05, 2022

## సమగ్ర వలస మరియు మొబిలిటీ భాగస్వామ్య ఒప్పందంపై భారత ప్రభుత్వం, ఫెడరల్ రిపబ్లిక్ ఆఫ్ జర్మనీ ప్రభుత్వం సంతకాలు చేయడం

డిసెంబర్ 05, 2022

భారత్ మరియు జర్మనీ మధ్య వలసలు అలాగే మొబిలిటీ భాగస్వామ్యం విషయంలో కీలక అంశాలకు సంబంధించి 2019లో ఇరు దేశాలు ఇచ్చిపుచ్చుకున్న స్టేట్‌మెంట్ ఆఫ్ ఇంటెంట్ అమలు దిశగా భారత ప్రభుత్వం మరియు ఫెడరల్ రిపబ్లిక్ ఆఫ్ జర్మనీ ప్రభుత్వం సమగ్ర వలసలు మరియు మొబిలిటీ భాగస్వామ్య ఒప్పందంపై సంతకాలు చేశాయి. భారత ప్రభుత్వం తరఫున విదేశీ వ్యవహారాల శాఖ మంత్రి డా. ఎస్. జైశంకర్, జర్మనీ ప్రభుత్వం తరఫున విదేశీ వ్యవహారాల ఫెడరల్ మంత్రి గౌరవనీయ అనాలీనా బేయర్‌బాక్ ఒప్పందాలపై సంతకాలు చేశారు.

జర్మనీతో వేగంగా విస్తరిస్తున్న భారత్ బహుముఖ వ్యూహాత్మక భాగస్వామ్యానికి ఈ ఒప్పందం నిదర్శనం. జర్మన్ స్కిల్డ్ ఇమిగ్రేషన్ యాక్ట్ 2020తో యూరోపియన్ యూనియన్ (ఈయూ) యేతర దేశాలకు చెందిన వర్కర్లకు అవకాశాలను మరింతగా పెరిగాయి. 2023 తొలినాళ్లలో అమలు చేయబోయే కొత్త చట్టం ద్వారా అర్హత కలిగిన విదేశీ వర్కర్ల వలసలకు మరింతగా తోడ్పాటు అందించాలని జర్మనీ ప్రభుత్వం తలపెట్టింది. ఉపాధి మార్కెట్‌పరంగా గమ్యస్థానాలుగా నిలవగలిగే దేశాల నెట్‌వర్క్‌తో ఒప్పందాలు కుదుర్చుకునే ప్రక్రియలో భారత్-జర్మనీ ఎంఎంపీఏ కూడా ఒక భాగం. ఆయా దేశాల్లోని ఉపాధి మార్కెట్‌లను భారతీయులకు అందుబాటులోకి తెచ్చే దిశగా సానుకూల వీసా విధానాన్ని రూపొందించాలన్న ద్వంద్వ లక్ష్యాల సాధనకు ఈ ప్రక్రియ తోడ్పడనుంది.

నైపుణ్యాలు మరియు ప్రతిభావంతుల మార్పిడిని పెంపొందించుకునే దిశగా మొబిలిటీ మరియు ఉద్యోగ అవకాశాలకు తోడ్పాటు అందించడానికి ఒప్పందంలో నిర్దిష్ట నిబంధనలు ఉన్నాయి. న్యూఢిల్లీలో

అకడమిక్ ఎవాల్యుయేషన్ సెంటర్, విద్యార్థులకు పద్దెనిమిది నెలల పాటు రెసిడెన్స్ పర్మిట్లను పొడిగించడం, ఏటా మూడు వేల ఉద్యోగార్థుల వీసాలు ఇవ్వడం, స్వల్పకాలిక సందర్శన కోసం మల్టిపుల్ ఎంట్రీ వీసాలను సులభతరం చేయడం, రీఅడ్మిషన్ ప్రక్రియలను క్రమబద్ధీకరించడం మొదలైనవి వీటిలో ఉన్నాయి. వలసలు మరియు మొబిలిటీ విభాగంలో సహకారాన్ని మరింతగా పెంపొందించుకునేందుకు ఈ ఒప్పందంతో ఒక సంయుక్త వర్కింగ్ గ్రూప్ ఏర్పాటవుతుంది. ఒప్పందంపై సంతకాలు చేసే కార్యక్రమంలో భారత్‌లో జర్మనీ రాయబారి డా. ఫిలిప్ అకర్‌మన్‌తో పాటు భారత్, జర్మనీ ప్రభుత్వ సీనియర్ అదికారులు పాల్గొన్నారు.

**న్యూఢిల్లీ**

**డిసెంబర్ 05, 2022**

DISCLAIMER: This is an approximate translation. The original is available in English on MEA’s website and may be referred to as the official press release.